క్లుప్తంగా

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ప్రజాదరణ



తొర్రూరు: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను చూసి మంత్రి ఎర్రబెల్లికి, బీఆర్ఎస్ నియోజకవర్గ నేతలకు మతి భ్రమించిందన్నారు. గ్యారెంటీ స్కీములతో బీఆర్ఎస్ నేతలు అంగీలు చింపుకుంటున్నారన్నారు. సంక్షేమానికి సంతకం కాంగ్రెస్ అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, కందాడి అచ్చిరెడ్డి, జాటోతు రవినాయక్, భూసాని రాము, రాయిపెల్లి రాజు, చరణ్, రావుల కిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

డోర్నకల్: నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటమనోహర్ కోరారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయజెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం వెంకటమనోహర్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాసాని నాగేశ్వర్ రావు, నాయకులు గణేష్‌నాయక్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

మరిపెడ: రాష్ట్రస్థాయిలో నిర్వహించే యోగా పోటీలకు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం తేళ్ల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, బయగాని రామ్మోహన్, విజయలక్ష్మీ, వెంకటేశ్వరరావు, ఇందిరా, శౌరి, మేరిశీల, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

గూడూరు: మండలంలోని మధనాపురం, గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా, రాజనపల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. మధనాపురం అధ్యక్షుడిగా లింగాల యాదవరెడ్డి, ఉపాధ్యక్షులు బోడ వాల్య, బోడ మోహన్, ప్రధాన కార్యదర్శి మలోతు మోహన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోడ భిక్షపతి, గుండెంగ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడ బాలు, ఉపాధ్యక్షుడు బాదావత్ ఈర్య, ప్రధాన కార్యదర్శి దామోదర్ కందిక, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాదావత్ బాలు, తేజావత్‌రాంసింగ్‌తండా అధ్యక్షుడిగా బోడ బోజి, ఉపాధ్యక్షుడు భూక్య బిచ్చా, ప్రధాన కార్యదర్శి భూక్య పంతు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య రాంచందర్, రాజనపల్లి అధ్యక్షుడిగా శ్యామల శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గద్దల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గట్టి రవిలను ఎన్నుకున్నారు.

అంబేడ్కర్ ఆలోచనతో ముందుకు సాగాలి



గూడూరు: ప్రతీ దళితుడు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానంతో ముందుకుసాగాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవ్‌రావు, ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్ అన్నారు. మండలంలోని మధనాపురంలో గురువారం దళితుల సమస్యలు, వారి స్థితిగతులపై అంబేడ్కర్ ఆలోచన విధానంపై అవగాహన సదస్సు రాష్ట్ర అధ్యక్షుడు బొక్కల ఆరోగ్యం అధ్యక్షతన నిర్వహించారు. దళితులందరికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తూ, అర్హులందరికీ గృహలక్ష్మి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వీరస్వామి, కృష్ణమూర్తి, రాజు పాల్గొన్నారు.

వాహనాల వేలం

గూడూరు: మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.15లక్షల 6వేల ఆదాయం వచ్చిందని జిల్లా అధికారి బి.కిరణ్, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎస్.భిక్షపతి తెలిపారు.

పూజలు.. నైవేద్యాలు.. అన్నదానాలు

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన వినాయక విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం సాయంత్రం కుటుంబ సమేతంగా వినాయకుడి అష్టోత్తర పూజలతో నైవేద్యాలు సమర్పించారు. మండపాల వద్ద అన్నదానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: పూజలు చేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు



గూడూరు: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చిన్నగూడూరు: అన్నదానం చేస్తున్న ఎస్సై సంతోష్ కుమార్



కేసముద్రం: ఆర్యవైశ్యభవన్‌లో అన్నదానం



మానుకోటలో మట్టి గణపతి వద్ద సుమలత



మరిపెడ: పూజలు చేస్తున్న భక్తులు



దోర్నకల్‌లో అన్నదానం..

వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోసం పాటుపడే బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. గురువారం పల్లెపల్లెకు బీజేపీ- ఇంటింటికి జాటోత్ హుస్సేన్‌నాయక్ ప్రజాఆశీర్వాద యాత్ర మండలంలోని కల్వల, గాంధీపురం జీపీ, వెంకట్రాంతండా, నారాయణపురం, వనాలకుంట తండా, బొచ్చుతండా, పీక్లాతండాల్లో సాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి, కొండ్రెడ్డి వీరారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్సీఓపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల ఆర్సీఓపై తక్షణమే చర్య తీసుకోవాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద శశికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ.. గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాల్లో ఇష్టం ఉన్న వారికిని కేటాయించారన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, భాస్కర్ రెడ్డి, రోహిత్, అఖిల్, మణికుమార్, మనోజ్ పాల్గొన్నారు.

పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్



నెల్లికుదురు: పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఇరుగు అనిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 20న కేసముద్రంలో జరిగిన పీవైఎల్ 8వ మహాసభలో ఎన్నుకున్నారు.

ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణం



రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: మండలంలోని నీలికుర్తి శివారు వీరసముద్రం చెరువు శిఖంలో అక్రమంగా రోడ్డు నిర్మించిన వారిపై చర్య తీసుకోవాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తేజావత్ అభినాయక్ అన్నారు. మండలంలోని నీలికుర్తి శివారు వీరసముద్రం చెరువులో అనుమతిలేకుండా నిర్మించిన వీరసముద్రం చెరువును బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అభినాయక్ మాట్లాడుతూ.. చెరువులో ఆక్రమించి ఇష్టానుసారంగా రోడ్డు నిర్మించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి పరశురాములు, జిల్లా ఈసీ నెంబర్ శ్రీను, బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి అఖిల్, కృష్ణమూర్తి, నాయకులు ప్రవీణ్‌కుమార్, నర్సింహానాయక్ పాల్గొన్నారు.

పేదలపై భారం మోపడం సరికాదు



జేసీబీని అడ్డుకున్న కాలనీవాసులు, నాయకులు

మహబూబాబాద్: జీఓ 59పేరుతో పేదలపై భారం మోపడం సరికాదని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకుంట్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులోని కొండపల్లిగోపాల్‌రావు నగర్‌కాలనీలో జీఓ 59కింద డబ్బులు చెల్లించని ఇళ్లను కూల్చివేసేందుకు జేసీబీతో అధికారుల వెళ్లగా కాలనీవాసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జీఓ 59తో న్యాయం జరుగుతుందని, పేదలు దరఖాస్తు చేసుకుంటే లక్షల్లో చెల్లించాలని నోటీసులు ఇచ్చారన్నారు. నామమాత్రంగా రుసుం చెల్లిస్తారే తప్పా, లక్షల్లో చెల్లించే పరిస్థితిలో పేదలు లేరన్నారు. ఆ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. సాంబలక్ష్మి, వీరన్న, పాల్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



తొర్రూరు: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న శాస్త్రవేత్త భాస్కర్, సిబ్బంది

తొర్రూరు: కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడని మార్కండేయ చేనేత యువజన సంఘం మండల అధ్యక్షుడు చిలుకమారి భాస్కర్ అన్నారు. లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ రోడ్డులో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు కందగట్ల సోమశేఖర్, ప్రతినిధులు కూరపాటి జగన్, వనం మోహన్, పారుపల్లి శ్రావణ్, ఆడెపు స్వామి పాల్గొన్నారు.

కేసముద్రం: స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, కోశాధికారి మామిడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, సామల రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామంలో గల జెన్నారెడ్డి వెంకటరెడ్డి ఉద్యాన పరిశోధన కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త భాస్కర్, శాస్త్రవేత్త ప్రశాంత్ కుమార్, ఏఈఓలు వెంకన్న, శేఖర్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని సందర్భంగా పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంఘం నాయకులు నాగన్న, వెంకన్న, జగన్నాథం, సతీష్, చంద్రమ్మ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మరిపెడ రూరల్: జర్నలిస్టుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. టీయూడబ్ల్యూజేయూ మరిపెడ మండలం ఎన్నికైన నూతనంగా కమిటీ సభ్యులు మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూనత కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే సత్తార్ పాషాను నవీన్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యుడు అధ్యక్షుడు ఎస్‌కే సత్తార్ పాషా, ఉపాధ్యక్షులు తిరుమలరావు, గోవర్ధన్, కార్యదర్శి మచ్చా రాజేష్, సహాయ కార్యదర్శి సిలువేరు ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిపై శ్రద్ధ వహించాలి

● డీఈఓ రామారావు



కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రామారావు

తొర్రూరు: ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిపై శ్రద్ధ వహించాలని, మొక్కుబడిగా విధులు నిర్వహించొద్దని డీఈఓ రామారావు తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను డీఈఓ తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల ఎఫ్ఏ ఫలితాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించారు. రుచిగా శుచిగా భోజనం అందించాలని సూచించారు. పదిలో వందశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా కృషి చేయాలని, విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా బోధన ఉండాలన్నారు. కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే సంకేతం ప్రజల్లోకి వెళ్లాలన్నారు. తెలుగు మీడియంలో కొనసాగుతున్న పలు కేజీబీవీల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. నైపుణ్యాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ బొజ్జ శైలజ, ఏసీజీఈ శ్రీరాములు, పెద్దవంగర హెచ్ఎం బి. శ్రీనివాస్, డీఆర్‌పీ శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులకు ఇతరత్రా అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద సెంటర్, ఈదులపూసపల్లి రోడ్డులో జరుగుతున్న పనులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగి రూపురేఖలు మారాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మహ్మద్ ఫరీద్, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, డీఈ సీహెచ్ ఉపేందర్, గోగుల రాజు, లింగుబాబు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరించాలి



ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

గార్ల: గార్ల పట్టణంలో వారం రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని సీపీఎం ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో రహదారిపై ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి కందునూరి శ్రీనివసరావు మాట్లాడారు. తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు బావులు ఉన్న ఇళ్లలోకి వెళ్లి నీటిని తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిన సమయంలో, గతంలో ఉన్న గార్ల రక్షిత మంచినీటి పథకం ద్వారా తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు ప్రత్యామ్నాయంగా తాగునీరు అందించడంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు అలువాల సత్యవతి, నాగరాజు, గఫార్, లక్ష్మి, హైమావతి, సత్తెమ్మ, పూలమ్మ, సమ్మయ్య, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పలువురి బైండోవర్

కొత్తగూడ: రానున్న ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా పలువురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు, పార్టీల పరమైన విమర్శలు చేసి గొడవలకు దారి తీసే అవకాశం ఉన్నట్లు గుర్తించిన ఓటాయి గ్రామస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వివరించారు. ఇక ముందు అలాంటి పోస్టులు పెట్టమనే వ్యక్తిగత పూచికత్తుపై తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి వదిలేసినట్లు తెలిపారు. సారంగపాణి, శ్రీహరి, రాములు, శ్రీరాములు, రమేష్, అనిల్ బైండోవరైన వారిలో ఉన్నారు.

పోలీసుల తనిఖీలు

కొత్తగూడ: మావోయిస్ట్ పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఏజెన్సీ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లో పరిచయం లేని వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని ఆయా గ్రామాల సర్పంచులు, పెద్దలకు ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థుల ఇబ్బందులు

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గల జెడ్పీఎస్ఎస్‌లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పీడీఎస్‌యూ సభ్యులు గుగులోతు దస్రూనాయక్ అన్నారు. గురువారం కాట్రపల్లి జెడ్పీఎస్ఎస్‌ను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.

పంటల పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని వంతడపల గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓలు రామకృష్ణ, కరిస్మా గురువారం పత్తి, మిరప పంటలను పరిశీలించారు. పంటల్లో ఉన్న చీడపీడల నివారణకు ఏఈఓలు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పత్తిలో సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు.

బీమా చెక్కు అందజేత

తొర్రూరు రూరల్: ఎల్ఐసీ సంస్థ ద్వారా అందిస్తున్న అనేక రకాల జీవిత బీమాలు ప్రతి కుటుంబానికి ఎంతో దోహదపడతాయని ఎల్ఐసీ బ్రాంచీ మేనేజర్ నరసింహరాములు అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఏజెంట్ వంగ బిక్షం ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబానికి రూ. 1.79 లక్షల బీమా చెక్కును అందించారు. సర్పంచ్ శీలం లింగన్నగౌడ్, ఆఫీసర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

బయ్యారం: గృహహింస, బాల్యవివాహాలు, ఆడపిల్లల అమ్మకాలు, వరకట్నవేధింపులపై గురువారం బయ్యారంలోని జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్నేహ మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ సంతోష్, సేవ్ ఎన్జీఓ సంస్థకు చెందిన ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

అధికారుల విచారణ

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామంలో గల క్రషర్ మిల్లుపై వచ్చిన పిర్యాదుపై గురువారం రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో విచారణ చేశారు. గ్రామానికి చెందిన భరత్ అనే వ్యక్తి ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని, ఈమేరకు క్రషర్‌మిల్లును సందర్శించి, అధికారులతో సంయుక్తంగా విచారణ జరిపినట్లు తహసీల్దార్ తెలిపారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

రహదారి బంద్

గార్ల: రైల్వే అండర్ బ్రిడ్జి పనుల మరమ్మతుల దృష్ట్యా మండలంలోని లింగ్యాతండా నుంచి డోర్నకల్ వెళ్లే ప్రజలు వయా పుల్లూరు రైల్వేగేటు మీదుగా వెళ్లాలని రైల్వే అధికారులు గురువారం తెలిపారు. పనులు ఈనెల 30 వరకు కొనసాగుతాయన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అవగాహన కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి నాగేష్ అన్నారు. గురువారం మండలంలోని మాటేడు గ్రామంలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మహంకాళి అశోక్, పద్మావతి, హేమలత పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

తొర్రూరు రూరల్: మండలంలోని మాటేడు గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగారపు యాకయ్య కుటుంబాన్ని గురువారం మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, నాయకులు సోమేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



మహబూబాబాద్ అర్బన్: సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు దీక్షను జెడ్పీహెచ్ఎస్ ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయుల బృందం గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రూ.20వేలను ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం స్వరూప రాణి, అసిస్టెంట్ సెక్రటరీ గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బద్రునాయక్, వీరన్న, నాగముని పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు: ప్రభుత్వం నిషేధించిన నల్లబెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సొల్ల తండాకు చెందిన బానోతు రవి, గూడూరు మండల రూప్లా తండాకు చెందిన గుగులోతు చిట్టిబాబు, గుగులోతు వీరుతో కలిసి అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈక్రమంలో వీరు ముగ్గురు కలసి మండలంలోని ఎర్రబెల్లిగూడెం, సొల్ల తండాల శివారు తండాలల్లో విక్రయించేందుకు చిత్తూరు నుంచి 80బస్తాలు, 40 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 బస్తాలు, క్వింటా పటిక గూడ్స్ వాహనంలో లోడు చేసుకుని వస్తున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి కాచికల్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాన్ని ఆపి ముగ్గురుపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. గూడ్స్ వాహనం, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బ్రాహ్మణపల్లి) గ్రామ శివారులో గల మున్నేరువాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని సీజ్ చేశామని రూరల్ ఎస్సై రాంచరణ్ గురువారం తెలిపారు. ఇసుక ట్రాక్టర్ సీజ్ కేసులో వాహన డ్రైవర్, యజమాని అయిన ముద్దంగుల దర్గయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

కౌన్సిలర్ ఇంట్లో చోరీ



దోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌వీధిలో నివాసం ఉంటున్న 8వ వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కౌన్సిలర్ భాగ్యలక్ష్మి తన భర్త శ్రీనివాస్, ఇద్దరు పిల్లలతో కలిసి గత మంగళవారం గుంటూరులోని ఆస్పత్రికి ఆరోగ్య పరీక్షల కోసం వెళ్లారు. గురువారం మధ్యాహ్నం ఇంటికి చేరుకోగా ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉండటం, లోపల నాలుగు బీరువాలు తెరిచి వస్తువులు, దుస్తులు చిందరవందరగా పడి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సీఐ ఉపేందర్‌రావుతో పాటు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించారు. ఇంట్లో పది తులాలకు పైగా బంగారు ఆభరణాలు, రెండు లక్షల రూపాయల వరకు నగదు ఉందని బాధితులు తెలిపారు.